క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ముదిగొండ: మండలంలోని పమ్మి, ముదిగొండ గ్రామాల్లో బుధవారం జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పర్యటించారు. ముదిగొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పమ్మిలో సీసీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ ప్రసాద్, డైరెక్టర్‌లు వీరారెడ్డి, శిల్వరాజు, శ్రీను, నాయకులు వెంకట్, లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఏన్కూరు: మండలంలోని తూతక లింగన్నపేట గుడ్‌న్యూస్ విద్యార్థులు జాతీయస్థాయి ఒలంపియాడ్‌లో ప్రతిభ కనబరిచారు. అమరావతి జాతీయ ఒలింపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన పోటీల్లో 10 వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా, గుడ్‌న్యూస్ విద్యార్థులు నాలుగు బహుమతులు సాధించారు. ఈసందర్భంగా వారిని ప్రిన్సిపాల్ బ్రిటో, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి లయన్స్‌క్లబ్ వితరణ

వైరా: మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన మాగుంట మాధురి ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీలో ఆల్‌ఇండియా ర్యాంకు సాధించడంతో ఆమె హాస్టల్ ఖర్చుల నిమిత్తం వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు రూ.23 వేలు ఆర్థిక సాయం అందించారు. బుధవారం వైరా ఆర్య వైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో మాధురిని శాలువాతో సత్కరించి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు డాక్టర్ కాపా మురళీ కృష్ణ, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, మనెం కృష్ణ, కట్టా శేఖర్‌బాబు, లగడపాటి ప్రభాకర్, ఉండ్రు శ్యాంబాబు, శ్రీనివాసరావు, రామారావు, మధుసూధనరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్ర సమ్మేళనం'ను జయప్రదం చేయండి

ఏన్కూరు: ఏప్రిల్ 9న హైదరాబాద్ ఎగ్జిబిషన్ మైదానంలో జరిగే సీపీఐ, సీపీఎం రాష్ట్రస్థాయి సమ్మేళనం జయప్రదం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం కోరారు. మండల కేంద్రంలో బుధవారం సీపీఎం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉభయ కమ్యూనిస్టులు ఐక్యతతో ప్రజాఉద్యమాలు రూపకల్పన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగేశ్వరావు, రాములు, లెనిన్, శ్రీనివాసరావు, జానీ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందు ఇస్తున్న లారీ యజమానులు

సత్తుపల్లి: లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, సర్వేశ్వరరావు, లియాకత్, శ్రీను, మౌలాలీ, నాగేశ్వరరావు, ఎండీ ముకరం హుస్సేన్, గౌస్‌పాషా, ఫయాజ్, సుభాని, రెహమాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వండి

వేంసూరు: ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ అన్నారు. కుంచపర్తి, జయలక్ష్మీపురం, కేజీ మల్లెల, శంబునిగూడెం పంచాయతీల్లో కాంగ్రెస్ పథకాలపై ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, సత్యం, వెంకటేశ్వరరావు, మధు, బుచ్చాలు, సత్యం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

ఏన్కూరు: గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రేపల్లెవాడలో జరిగింది. వివరాల ప్రకారం. మండలంలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన ఖాసీమ్ పాష(18) ఖమ్మంలో తన తాత వద్ద ఉంటు అక్కడే డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం రాత్రి హఠాత్తుగా గుండెనొప్పి వచ్చింది. వెంటనే ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధృవీకరించారు. మృతుడికి తండ్రి నాగులుమీరా, తల్లి మోహబుబా, సోదరుడు మదర్‌పాష ఉన్నారు.

రోడ్లు ఇంతేనా..?

- నత్తనడకన మిషన్ భగీరథ పనులు
- గుంతలు, రాళ్లదిబ్బలతో రోడ్లు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదచారులు

సత్తుపల్లిటౌన్: రహదారి పొడవునా గుంతలు.. చిప్స్‌రాళ్లు ఏమాత్రం వాహనాలు అదుపుతప్పినా ఇక అంతే సంగతులు. ఇది సత్తుపల్లి పట్టణంలో జాతీయ రహదారి, అంతర్గత రహదారుల దుస్థితి. పట్టణంలోని జాతీయ రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్‌ను ఆనుకొని మీటరుకుపైగా వెడల్పుతో మిషన్ భగీరథ పైపులైన్ విస్తర్ణ కోసం గోతులు తీశారు. ఆ గోతులను చిప్స్, రాళ్లతో పూడ్చి సరిపెట్టారు. దానిపై తారు వేయడంలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో పట్టణంలో ప్రయాణికులు ముప్పుతిప్పలు పడుతున్నారు. మంచిగా ఉన్న బీటీ, సీసీరోడ్లను తవ్వడంతో అవి పాడై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కలెక్టర్ బీపీ గౌతమ్ సత్తుపల్లిని సందర్శించినప్పుడు అధికారులతో పైప్‌లైన్ పనులు వేగవంతం చేయాలని ఆదేశించినప్పటికీ నిర్లక్ష్యం వీడని పరిస్థితి నెలకొంటుంది.


చిప్స్‌తో పూడ్చిన దృశ్యం పాడైన సీసీ రోడ్డు

జారిపడుతూ..

ద్విచక్రవాహనాలు చిప్స్, రాళ్లపై ప్రయాణించేక్రమంలో వాహనాలు జారి ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఉరుకుల పరుగుల జీవితంలో అధ్వానంగా ఉన్న ఈ రోడ్లపై రాకపోకలు సాగించే క్రమంలో ఎక్కడ ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. పైప్‌లైన్ విస్తరణ కోసం రహదారులు తవ్వి చిద్రం చేసిన అధికారులకు పూర్తిగా మరమ్మతులు చేయకపోవడంతో పట్టణ ప్రజలు మండిపడుతున్నారు.

పార్కింగ్ సమస్య..

ఫుట్‌పాత్‌ను ఆనుకొని పట్టణంలో మూడుకిలోమీటర్ల పొడవునా రోడ్డుకు ఇరువైపులా వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించారు. అయితే ఆ స్థలంలో గోతులు తీసి చిప్స్, రాళ్లతో నింపటంతో వాటిపై వాహనాలు పెట్టేటప్పుడు, తీసేటప్పుడు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏడాది కాలంగా పట్టణంలో ఈ పనులు జరుగుతున్నా.. పనుల్లో వేగం లేకపోవటంతో ప్రజలు ఛీ.. ఛీ ఇవేం రోడ్లు అంటూ విసుక్కుంటున్నారు.

మమ అనిపిస్తున్నారు..

పట్టణంలో ప్రతి ఇంటికి శుద్ధి జలం సరఫరా చేసేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమం చేపట్టింది. పట్టణంలోని అంతర్గత రహదారులను తొలుత తవ్వి పైప్‌లైన్ వేశారు. ఆ సమయంలో తాగునీటి పైపులైన్లు పగిలి చాలా ప్రాంతాల్లో తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ పైప్‌లైన్ గోతులు మట్టితో పూడ్చి.. మమా అనిపించారు. ఇటీవల కురిసిన వర్షాలకు అయ్యగారిపేటలో పైప్‌లైన్ గోతులు సరిగా పూడ్చకపోవటంతో ఆ గోతుల్లో వాహనాలు దిగబడిన సంఘటనలు చాలానే ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మరమ్మతులు నాణ్యతగా వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.


సత్తుపల్లిలో జాతీయ రహదారి పక్కన ఫుట్‌పాత్‌ను ఆనుకొని గొయ్యి

బండి తీయాలంటే యాతనే..



షాపులోకి వెళ్లటానికి ఈ రాళ్ల దిబ్బలపై బండి పెట్టాలన్నా.. తీయాలన్నా.. నరక యాతన పడుతున్నాం. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నప్పుడు సైడ్‌కు దిగితే చిప్స్‌రాళ్లపై ద్విచక్రవాహనాలు జారి కిందపడుతున్నాయి. ఈ పనులను త్వరగా పూర్తి చేయాలి.

– ఎస్‌కే హుస్సేన్, షాపు నిర్వాహకుడు, సత్తుపల్లి

చర్యలు తీసుకుంటాం..



సత్తుపల్లి మున్సిపాలిటీలో మిషన్ భగీరథ తాగునీటిని పూర్తి స్థాయిలో అందించేందుకు పైపులైన్ విస్తరణ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ట్రైల్‌రన్ పూర్తి చేసి రోడ్లకు మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

– కె.సుజాత, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

ఘనంగా అయ్యప్ప పల్లకీ సేవ


తల్లాడ: మల్లవరంలో అయ్యప్ప స్వామి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో బుధవారం అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ఘనంగా పల్లకీ సేవ నిర్వహించారు. అయ్యప్ప స్వామి కల్యాణ మండపం నుంచి స్వామి వారిని పల్లకిలో ఊరేగించారు. ఈ సందర్భంగా మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

కనకగిరి శివాలయంలో అన్నదానం..

కల్లూరు: అయప్పస్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని కల్లూరు అయప్ప భక్తబృందం ఆధ్వర్యంలో బుధవారం కనకగిరి శివాలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమం అయ్యప్పస్వామి భక్త బృందం సభ్యులు మల్లాది బసవయ్య, పసుమర్తి చందర్‌రావు, కాటేపల్లి రజనీకాంత్, జి సత్యం, బి శ్రీను, శీలం కృష్ణారెడ్డి, ఖమ్మంపాటి అప్పారావు, జిల్లా తిరమలరావు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ..

పెనుబల్లి : పెనుబల్లి ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు అయ్యప్ప జన్మదినాన్ని పురస్కరించుకొని మాలధారులు పండ్లు, రొట్టెలు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు సుబ్బారావు స్వామి, నాగరాజు స్వామి, సుబ్బారావు స్వామి, టేకులపల్లి నాగరాజుస్వామి, మాధవరావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ రుణాలకు లబ్ధిదారులు ఎంపిక


లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న దృశ్యం

కొణిజర్ల: మండలంలో వివిధ పంచాయతీల నుంచి 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను మైనార్టీ రుణాలకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆర్ రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన సుమారు 240 మంది దరకాస్తు దారులు హాజరయ్యారు. వీరిలో లక్ష రూపాయలు రుణం కోసం 6 మందిని, రూ.2 లక్షల కోసం ఇద్దరిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుశీల, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గిద్దెవారిగూడెంలో బీటీ రోడ్డు పనులు ప్రారంభం


బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

కారేపల్లి: మండలంలోని గిద్దెవారిగూడెం గ్రామం నుంచి ఇల్లెందు–ఖమ్మం ప్రధాన రహదారి వరకు గల మెటల్ రోడ్డు బీటీ రోడ్డుగా మారనుంది. ఈ రోడ్డు పనులను ఎంపీపీ మాలోత్ శకుంతల బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి బీటీ రోడ్డు కోసం ఎదురు చేస్తున్న ఆయా ప్రాంత ప్రజల ఆశలు నెరవేరనున్నాయన్నారు. రోడ్డు విషయమై ఎమ్మెల్యే రాములు నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ జర్పుల బోడెమ్మ, మాలోత్ కిషోర్, ఎంపీటీసీ సోనిజామ్లా, సొసైటీ వైస్ చైర్మన్ మంగీలాల్, సంతగుడి చైర్మన్ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ ఉపేందర్, ముత్యాల సత్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం


వైరా: బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వైరా/సత్తుపల్లి/ఏన్కూరు: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బండిసంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు దహనం చేశారు. సత్తుపల్లిలోని అంబేడ్కర్ సెంటర్‌లో, ఏన్కూరు మండలంలో, వైరాలోని స్థానిక రింగ్ సెంటర్‌లో సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైరా ఎమ్మెల్యే లావుడ్యారాములునాయక్ మాట్లాడారు. పదో తరగతి హిందీ పేపర్ లీకేజీ చేసి నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్న బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో బీఆర్ఎస్ నాయకులు సీతారాములు, లాలు, మైసారావు, బాలాజీ, శ్రీకాంత్, ఎస్‌కే రఫీ, అంకమరాజు, ఆత్మకమిటీ చైర్మన్ వాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమ, శ్రీను, శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వర్లు, బీడీకే రత్నం, మోహన్‌రావు, లాల్‌మహ్మద్, హన్మంతరావు, సక్కుబాయి, మురళి, బీబా, మనోహర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి శిక్షణ


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రత్న మనోహర్

తల్లాడ: తల్లాడలో బుధవారం వైద్య సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సంద్భంగా వైద్యాధికారి రత్న మనోహర్ మాట్లాడుతూ.. ఎవరికైనా అకస్మాత్తుగా గుండె కొట్టుకోవడం ఆగిపోయి స్పృహ కోల్పోతే సకాలంలో వారికి సీపీఆర్ చేసినట్‌లైతే గుండె కొట్టుకొని ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. గుండె పోటు, రక్త పోటు రాకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పుల్లయ్య, రాజేశ్వరీ, వసంతకుమారి, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో వసతులు కల్పించాలి


పీహెచ్‌సీ ముందు ఆందోళన చేస్తున్న ఆశ వర్కర్లు

కారేపల్లి: కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీరు, మరుగదొడ్లు తదితర వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బుధవారం ఆశ వర్కర్లు ఆందోళన చేపట్టారు. పీహెచ్‌సీలో సరైన వసతులు లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇక్కడ పలు శిక్షణలకు ఆశలు హాజరువుతుంటారని, ఈ క్రమంలో కొన్నిసార్లు ఆస్పత్రిలోని ఉండాల్సి వస్తుందన్నారు. పీహెచ్‌సీకి గర్భిణులు, బాలింతలు తదితర రోగులు వైద్య కోసం వస్తుంటారు. వీరికి కనీసం నీరు, మరుగుదొడ్లు సౌకర్యాలు లేక వారంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున అధికారులు తక్షణమే స్పందించి పీహెచ్‌సీలో వసతులు కల్పించాలని కోరారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారి సురేష్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో హెల్త్ వర్కర్ల యూనియన్ నాయకులు ఎల్లబోయిన రాధ, వాంకుడోతు కమల, భూక్యా సుజాత, కుర్సం సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కిష్టారాన్ని పరిశీలించిన పీఓ నర్సింహారావు


అంబేద్కర్‌నగర్ కాలనీ వాసులతో మాట్లాడుతున్న కిష్టారం పీఓ నర్సింహారావు

సత్తుపల్లిరూరల్: బొగ్గు లోడింగ్ కారణంగా దుమ్ము, దూళితో ఇబ్బందులు పడుతున్న కిష్టారంలోని అంబేడ్కర్‌నగర్‌ను బుధవారం కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ నర్సింహారావు పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. బొగ్గు లోడింగ్ మూలంగా ప్రతిరోజు ఇళ్లల్లోకి దుమ్ము వస్తుందని, దుమ్ము రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. తాత్కాలికంగా గ్రామంలో దుమ్ము, దూళి రాకుండా ట్యాంకర్‌తో నీళ్ల చల్లటం జరుగుతుందని గ్రామస్తులకు పీఓ వివరించారు. కార్యక్రమంలో అంబేద్కర్‌నగర్ వాసులు, ఎంపీటీసీ సభ్యురాలు పాలకుర్తి సునీత, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిజ్ఞాస పోటీలకు ఎంపిక

మధిర: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికయ్యారు. 'శ్రీకృష్ణ దేవరాయల సాహితీ వైభవం'పేరిట ప్రాజెక్ట్‌ను తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎస్.ఇందిర పర్యవేక్షణలో వి.రత్నకుమారి, పుల్లమ్మ, రాకేష్, నవీన్, సతీష్ రూపొందించగా రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ ఏఎల్ఎస్.శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, అధ్యాపకులు అభినందించారు.

అన్నారుగూడెంలో అంకమ్మ జాతర ప్రారంభం

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో బుధవారం అంకమ్మ జాతర ప్రారంభమైంది. ఉదయం ఆలయ కమిటీ చైర్మన్, తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళతోరనాలు కట్టారు. పూజారి సుబ్రమణ్శేశ్వరశర్మ వేదమంత్రోచ్చరణాల మధ్య ఆలయాన్ని అలంకరించారు. జాతర సందర్భంగా ఈ నెల 8 వరకు అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, మధు, ప్రసాదరావు, నరసింహారావు, నరసింహారావు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

ముదిగొండ: మండలం అమ్మపేటలో వేంచేసి యున్న శ్రీవెలగొండ వేంకటేశ్వరస్వామి కల్యాణం సందర్భంగా బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఆలయంలో స్వామివారిని పెండ్లికుమారునిగా అలంకరించారు. రాత్రి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, అఖండ దీపారాధన, అంకురారోపణ, గురుడప్రసాద వితరణ కార్యక్రమాలను గుంటూరు శేషాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు వెంకరమణాచార్యులు, పవనాచార్యులు ఘనంగా నిర్వహించారు.

కంటి వెలుగు వైద్యశిబిరం ప్రారంభం

సత్తుపల్లిరూరల్: మండలంలోని తుంబూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని బుధవారం జెడ్పీటీసీ సభ్యుడు కూసంపూడి రామారావు, సర్పంచ్ మొదుగు నీలిమ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం ప్రజలు కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వికాష్, ఏఎన్ఎంలు వెంకటమ్మ, శాంతిప్రియ, సునీత పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పదో తరగతి హిందీ పరీక్ష పేపర్ లీకేజీలో హస్తం ఉందని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో అన్ని మండలాల్లోని స్థానిక బీజేపీ నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై వారిని విడుదల చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


మధిర: పోలీసులు అరెస్ట్ చేసిన బీజేపీ నాయకులు


సత్తుపల్లిలో అరెస్ట్ అయిన బీజేపీ నేతలు


కొణిజర్లలో..


వైరా: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్ తదితరులు


సత్తుపల్లిరూరల్: 15వ బెటాలియన్‌లో..


బోనకల్: మోటమర్రిలో..

జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నియోజకవర్గాల వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్


వైరారూరల్: సిరిపురంలో..


సత్తుపల్లిటౌన్: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..


ఏన్కూరులో..


తల్లాడ: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, తదితరులు


చింతకాని: నాగిలిగొండ పంచాయతీ కార్యాలయంలో..


ముదిగొండలో..


కల్లూరు: కేక్ కట్ చేస్తున్న దృశ్యం


ఎర్రుపాలెం: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


పెనుబల్లి: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సత్తుపల్లి రూరల్ సీఐ హనోక్


కల్లూరురూరల్: రామకృష్ణపురంలో.. నివాళులర్పిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్


కొణిజర్ల: గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు